# Govindudu Ela Raade

Singer: Vijaya Vipanchi

## TELUGU

గోవిందుడెలరాడె ఓ కేశవా గోపాలుడెలరాడె

గోవిందుడెలరాడె ఓ మాధవా గోపాలుడెలరాడె

నల్ల నల్లనివాడె ఓ కేశవా నామాలు కలవాడె

పట్టు పుట్టము వాడె ఓ మాధవా నెమలి పింఛమువాడె || గోవిందుడెలరాడె ||

మత్స్యావతరమున మడుగులోన దాగినాడె

మడుగులోన దాగినాడె వేదములు తెచ్చినాడె || గోవిందుడెలరాడె ||

వరహావతరమున వసుధను ఎత్తినాడె

వసుధను ఎత్తినాడె అసురుని చీల్చినాడె || గోవిందుడెలరాడె ||

కూర్మావతరమున మందరము మోసినాడె

మందరము మోసినాడె అమృతము తెచ్చినాడె || గోవిందుడెలరాడె ||

నరసింహ రూపమున స్తంభమున దాగినాడె

స్తంభమున దాగినాడె రక్కసుని చీల్చినాడె || గోవిందుడెలరాడె ||

వామనవతరమున బలిని దానమడిగినాడె

బలిని దానమడిగినాడె బ్రహ్మండము నిండినాడె || గోవిందుడెలరాడె ||

పరశురాముడై తాను రాజులను చంపినాడె

రాజులను చంపినాడె భూమి దానమిచ్చినాడె || గోవిందుడెలరాడె ||

రామవతరమున రావణుని చీల్చినాడె

రావణుని చీల్చినాడె భూమి భారము తీర్చినాడె || గోవిందుడెలరాడె ||

కృష్ణావతరమున లీలలెన్నొ చూపినాడె

లీలలెన్నొ చూపినాడె వేణువును ఊదినాడె  || గోవిందుడెలరాడె ||

బుద్ధావతరమున సుద్దులెన్నొ నేర్పినాడె
సుద్దులెన్నొ నేర్పినాడె బౌద్ధ మతం నిల్పినాడె  || గోవిందుడెలరాడె ||

సంఘవతరమున కెశవుడై పుట్టినాడె
కెశవుడై పుట్టినాడె సంఘ శాఖ  పెట్టినాడె  || గోవిందుడెలరాడె ||

Generated by Vijayavipanchi